# న్యూట్రాసూటికల్స్ కల నిజం చేసుకున్నా..






**ప్రపంచీకరణ యుగంలో సంపన్న దేశాల రహస్యం 'ఆంత్రప్రెన్యూర్‌షిప్'. తెలివితేటలే పెట్టుబడిగా, వ్యూహాలే ముడి సరుకుగా కొత్త ఆలోచనలకు ఆవిష్కరణలు చేస్తున్న కాలంలో యుద్ధానికి మించిన సాహసం చేయాలి. ఆ తెగువలేక కంఫర్ట్ జోన్‌లో ఉద్యోగాలు చేసే యువకులెందరో! బతికితే ఆంత్రప్రెన్యూర్‌గానే బతకాలని కలగన్న యువకుడిని కాలం ఉద్యోగిగా మార్చింది. కానీ, అతని కలను మార్చలేకపోయింది. ఆ కల ఎన్ని మలుపులు తిరిగి నిజమయ్యిందో? ఎన్ని ఇన్‌స్టిట్యూషన్లకు నాంది పలికిందో? ఎన్ని అవార్డులు సాధించిందో? ఎన్ని సర్టిఫికేట్లు అందుకుందో? తెలుసుకోవాలంటే అమెరికాలో విడుదలైన UNCHARTEDలోని ఏడుగురు స్ఫూర్తిమంతమైన భారత ఆంత్రప్రెన్యూర్ల కథల్లో ఒకటైన డాక్టర్ నరేంద్రరామ్ నంబుల లైఫ్ (స్పాన్) స్టోరీ చదవాలి.**




లైఫ్ స్పాన్ బ్రాండ్ అంబాసిడర్ నిఖత్ జరీన్

**ఇన్‌స్టిట్యూట్** ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ (హైదరాబాద్)లో ఎంబీఏ చదివే అరవై మంది విద్యార్థుల్లో ముగ్గురికి తప్ప మిగతా వాళ్లందరికీ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఆఫర్లు వచ్చాయి. ఉద్యోగం రాని ముగ్గురిలో నేనొకడిని. అప్పటికి ఉద్యోగం చేయాలనే కోరికే లేదు. కాబట్టి కష్టపడి చదవాలనే పట్టుదలా లేదు. పెద్దయ్యాక ఉద్యోగం చేయాలన్న ఆలోచన లేకుండా పెరిగాను. దానికి కారణం మా నాన్న డాక్టర్ ఎన్.పి.రామ్. ఆయన ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్. తను ఏది కొనాలన్నా ఎంతో ఆలోచించేవారు. ఏ వస్తువు కొనమన్నా ఇది కొనాలా? వద్దా?, దానివల్ల ఉపయోగం ఏంటి? అనుకునేవారు. నేను ఉద్యోగం చేస్తే నా లైఫ్ కూడా ఇలాగే ఉంటుందనుకున్నాను. కాబట్టి సొంతంగా వ్యాపారం చేయాలన్న ఆలోచన నాతోపాటే పెరిగింది. నాన్నకు క్రీడా పాఠశాలల సంచాలకుడిగా ప్రమోషన్ వచ్చింది. హైదరాబాద్‌కు బదిలీ అయింది. ఇద్దరు డ్రైవర్లు, రెండు కార్లు, గవర్నమెంట్ బంగళా, వాచ్‌మెన్, వంట మనిషి.. లైఫ్ రాయల్‌గా ఉండేది. ఇదంతా చూసిన ఫ్రెండ్స్ 'నీకేంట్రా!.. నువ్వు జాబ్ చేయకపోయినా నడుస్తుంది. మీ నాన్న బాగా సంపాదించే ఉంటాడులే' అనేవాళ్లు. నేనూ అలాగే అనుకున్నాను.

**చీకట్లో చిరు దివ్వె**

నాన్న రిటైర్ అయ్యారు. నా ఎంబీఏ

